## సంధ్యాసమస్యలు

ఆ సాయంత్రం....
రాక్సీలోనార్మా షేరర్,
బ్రాడేలోకాంచనమాల:
ఎటకేగుటో సమస్య తగిలం
దొకవిద్యార్థికి :
ఉడిపీశ్రీకృష్ణవిలాస్‌లో--
అటుచూస్తే బాదం హలా,
ఇటుచూస్తే సేమ్యా యిడ్లీ:
ఎంచుకునేసమస్య కలిగిం
దొకఉద్యోగికి :
ఆ సాయంత్రం....
ఇటుచూస్తే అప్పులవాళ్ళూ
అటుచూస్తే బిడ్డలఆకలి :
ఉరిపోసుకుచనిపోవడమో,
సముద్రమునపడిపోవడమో --
సమస్యగాఘనీభవించిం
దొకసంసారికి :

## దేనికొరకు

వేళకాని వేళలలో,
లేనిపోనివాంఛలతో--
దారికానిదారులలో ,
కానరానికాంక్షలతో --
దేశంకొరకు పదే పదే
దేవులాడుతావ్?
ఆకటితో,అలసటతో ,
ప్రాకులాడతావ్?

శ్రీనివాసరావ్:

శ్రీనివాసరావ్:
దేనికోసమోయ్?
నడిరాతిరికడలివద్ద
హోరుగాలిఉపశ్రుతిగ,
నీలోనేనీవేదో
ఆలపించుతావ్?
అవ్యక్తపుటూహలతో
ఆలపించుతావ్?
జగమంతానిదుర మునిగి
సద్దణగిననడిరాతిరి
నీలోనేనీ వేదో
ఆలకించుతావ్?
శ్రీనివాసరావ్:
శ్రీనివాసరావ్:

1939

## కేక

నిద్రకువెలియై ...
నేనొంటరినై....
నాగదిలోపల చీకటిలో
చీకటిలోపలనాగదిలో :
నాగదిలో...
చీకటిలో....

నేనొక్కడినై....
నిద్రకువెలియై...
కన్నులనిండినకావిరితో :
కావిరినిండి కన్నులతో:
కన్నులలో....
కావిరితో.....

నిద్రకువెలియై....
నేనొక్కడనై ...
గుండెలకప్పినగుండెలతో :

కుంపటికప్పినగుండెలతో :
గుండెలలో.....
కుంపటితో.....

నాకనుగోనల,
నాయెదగోడల,
నాలుగుదిక్కుల బాకులతో....
బాకులతోటల బాటలతో....
బాటలలో...
బాకులతో....
భగభగ భుగ భుగ
భగభగ మండే
నాగది చీకటి నాలుకతో:
నాలుకచీలిన నాగులతో:

నాగదిలో.....
నాగులతో....
ఇరవైకోరల,
అరవైకొమ్ముల,
క్రూరఘోర కర్కోటకులో ?
దారుణమారణ దానవభాషలు :
ఫేరవభైరవ భీకరఘోషలు :
ఘోషలభాషల,
ఘంటలమంటల
కంటకకంతపు గణగణలో ?
చిటికెలమెటికల చిటపటలో?

నేనొంటరినై...
నిద్రకువెలియై...
చీకటిలోపల నా గదిలో:
నాగదిలోపల చీకటిలో:
చీకటిలో...
ఆకటితో....

20-6-1939

మహాప్రస్థానం



14వ భాగము

## పేదలు

అంతేలే పేదల గుండెలు:
అశ్రువులే నిండిన కుండలు:
శ్మశానమున శశికాంతులలో
చలిబారినవెలి రాబండలు:
అంతేలే, పేదల మూపులు:
అణగార్చగవిధి త్రోద్రోపులు,
వయోధితటకుటీరములవలె
భరియించవుబాధల మోపులు:
అంతేలే, పేదల చేతులు:
శ్లథశైశిరపలాశరీతులు :
విశుష్కములు,పరిపాండురములు :
విచలించెడువిషాదహేతులు:
అంతేలే, పేదల కన్నులు:
వినమ్రములు,వెతల వ్రణమ్ములు:
తుఫానులో తడిసిన , జడిచిన
గోమాతలకన్నుల తమ్ములు:
అంతేలే, పేదల బ్రతుకులు:
తిరిపెమునకుపిడికెడు మెతుకులు:
తెరువెరుగనిదీర్ఘ రాత్రిలో
తలపగిలెడి తలపులగతుకులు :

## గర్జించు రష్యా!

గర్జించరష్యా :
గాండ్రించరష్యా :
పర్జన్యశంఖంపలికించు రష్యా :
దౌర్జన్యరాజ్యం ధ్వంసించరష్యా :
లేలే,రష్యా :
రారా,రష్యా :

రష్యా: రష్యా : రష్యా : ఓ రష్యా :
వ్యక్తిసతస్సిద్ధ సాతంత్రదాతా:
పతితనిర్గతిక ప్రపంచత్రాతా:
బావికలసర్ణభవన నిర్మాతా:
లేలేలేరష్యా :
రారారారష్యా
రష్యా: రష్యా : రష్యా : రష్యా

పుష్కిన్,గోగోల్, షెకోవ్, టాల్‌స్టాయ్,
డోస్టోయ్‌వస్కీ,గోర్కీ, కూప్రిన్
శిల్పసమ్రాట్టులై
జీవితంమథియించి,
పాపపంకం నుండి పద్మాలుపుట్టించి,
కార్మికసర్గాన్ని కలగన్నరష్యా :
రష్యా: రష్యా : రష్యా : నా రష్యా :
మార్క్స్,ఎంగెల్స్ మహాప్రవక్తలై
మానవపురోగమన మార్గాలుతెరువగా
లెనిన్‌తపస్సు.
స్టాలిన్‌సేద్యం
జలించిన,ఫలించిన సముజ్జలతేజం :
యునైటెడ్‌సోవియట్ సోషలిస్ట్‌రాజ్యం
సాతంత్రశత్రువుల గుండెల్లోబల్లెం :
వరపీడనాపరుల ప్రాణాలఅభైరవి :
రారారా,రష్యా :
లేలేలే,రష్యా :
రష్యా: రష్యా : రష్యా : ఓ రష్యా :

ఈఅగ్ని వర్షాలు,
ఈరక్తపాటాలు,
ఎలాగూవచ్చాయి, ఏమయితేకానీ :
ఈసవన రంగంలో ఎగరనీజీవాలు :
ఈసమయం తుది చూడక
ఇకనిలిచిపోరాదు :
తిరుగులేనిప్రతిజ్ఞ తీసుకోరష్యా :
పెట్టుబడికూటాలు కట్ట కడుతున్నాయి:
కుట్రలు, కూహకం చెలరేగుతున్నాయి
అసత్యప్రచారపు రేడియో బాకా:

రాజకీయాలలోరంగుల వేషాలు,
మరఫిరంగులు తెచ్చిమందిచ్చి రష్యా :
విమానబాహువులువిసురుతూ, రష్యా : :
అనంతప్రపంచం అంతటానీవై
నీగొడుగు నీడల్ని సాగించురష్యా :
సతంత్రత,సమానత సాధించురష్యా :
రష్యా: రష్యా : రష్యా : ఓ రష్యా :
సుప్తకంకాళాలు మేలుకొంటున్నాయి:
ప్రపంచపడగెత్తి బుసకొట్టిలేచింది :
కార్మికులు,కర్షకులు , తాడితులు,పీడితులు ---
కెరటాలుగాపొంగి తిరగబడుతున్నారు:
ప్రపంచంనీ కోసం పరిపకంగా వుంది :
కోటిగొంతులునిన్ను కోరి రమ్మన్నాయి:
కోటిచేతులు నిన్నుకౌగిలిస్తున్నాయి :
సైఅంటూ రష్యా :
జైఅంటూ రష్యా :
లేలేలేరష్యా :
రారారారష్యా :
రష్యా: రష్యా : రష్యా : ఓ రష్యా :

1941

## నిజంగానే

నిజంగానేనిఖిలలోకం
నిండుహర్షంవహిస్తుందా ?
మానవాళికినిజంగానే
మంచికాలంరహిస్తుందా ?

నిజంగానే,నిజంగానే
నిఖిలలోకంహసిస్తుందా ?
దారుణదేషాన్ని పెంచే
దానవతంనశిస్తుందా ?

బానిసలసంకెళ్ళు బిగిసే
పాడుకాలంలయిస్తుందా ?
సాధుసతపుసోదరతపు
సాదుతత్తంజయిస్తుందా ?

జడలువిచ్చిన, సుడులురెచ్చిన
కడలినృత్యం శమిస్తుందా?
నడుమతడబడి,సడలి,ముడుగక
పడవతీరం క్రమిస్తుందా ?

నిజంగానే, నిజంగానే ?

## నీడలు

చూడు,చూడు, నీడలు:
నీడలు,పొగ మేడలు :
యుగయుగాల దోపిడిలో,
నరనరాలరాపిడిలో---
పగమారిన,
పొగచూరిన

శాసనాలజాడలు :
జాలిజార్చుగోడలు :
చూడు,చూడు, నీడలు:
నీడలు,పొగ మేడలు :

చూడు,చూడు, నీడలు:
పేదవాళ్ళవాడలు :

నరనరాలవేదనలో
తరతరాలరోదనలో--
బక్కచిక్కి:
బిక్కచచ్చి
పడినబతుకు గోడలు:
పాడుపడ్డవాడలు :
చూడు,చూడు, నీడలు:
పేదవాళ్ళవాడలు :
చూడు,చూడు, నీడలు:
పూలులేని కాడలు :
తరతరాలచెరసాలల
రకరకాలతెరచాటుల
పొదిగిటిలో
ఒదిగిలిపడు
నిర్భాగ్యపునీడలు :
ఎడారిలోఓడలు :
చూడు,చూడు, నీడలు:
పూలులేనికాడలు :

చూడు,చూడు, నీడలు:
పీడలతోక్రీడలు :
చూడు,చూడు, నీడలు:
సూర్యునితోక్రీడలు :
సూర్యునిసూదులతో
క్రీడలాడునీడలు :

మహాప్రస్థానం

Previous

16వ భాగము

# జగన్నాథునిరథచక్రాలు

పతితులార:

భ్రష్టులార:

బాధాసర్పదష్టులార :

బ్రతుకుకాలి,

పనికిమాని,

శనిదేవత రథచక్రపు

టిరుసులలోపడి నలిగిన

దీనులార:

హీనులార:

కూడులేని, గూడు లేని

పక్షులార: భిక్షులార :

సఖులవలనపరిచ్యుతులు,

జనులవలనతిరస్కృతులు,

సంఘానికిబహిష్కృతులు---

జితాసువులు,

చ్యుతాశవులు.

హృతాశ్రయులు,

హతాశులై

ఏడవకండేడవకండి :

మీరక్తం , కలగి కలగి

మీనాడులు కదలికదలి

మీప్రేమలు కనలికనలి

ఏడవకండేడవకండి.

ఓవ్యథానివిష్టులార :

ఓకథావశిష్టులార :

పతితులార:

భ్రష్టులార:
బాధాసర్పదష్టులార:
ఏడవకండేడవకండి :

వస్తున్నాయొస్తున్నాయి...
జగన్నాథ,
జగన్నాథ,
జగన్నాథరథచక్రాల్ :
జగన్నాథునిరథచక్రాల్ :
రథచక్రాల్,
రథచక్రాల్,
రథచక్రాల్,రథచక్రా
లొస్తున్నాయొస్తున్నాయి :

పతితులార:
భ్రష్టులార:
మొయిల్దారిని
బయల్దేరిన
రథచక్రాల్,రథచక్రా
లొస్తున్నాయొస్తున్నాయి :

సింహాచలంకదిలింది,
హిమాలయంకరిగింది,
వింధ్యాచలంపగిలింది--
సింహాచలం,
హిమాచలం,

వింధ్యాచలం,సంధ్యాచలం...
మహానగాలెగురుతున్నాయి :
మహారథంకదులుతున్నాది:
చూర్ణమాన
ఘూర్ణమాన
దీర్ణమానగిరిశిఖరాల్
గిరగిరగిరతిరుగుతున్నాయి :
పతితులార:
భ్రష్టులార:
బాధాసర్పదష్టులార!
రారండో! రండో! రండి !

ఊరవతలనీరింకిన
చెరువుపక్క,చెట్టునీడ--
గోనెలతో, కుండలతో,
ఎటుచూస్తేఅటు చీకటి,
అటుదు ః ఖం,పటు నిరాశ--
చెరసాలలు,ఉరికొయ్యలు,
కాలువలోఆత్మహత్య!
దగాపడినతమ్ములార !
మీబాధలునే నెరుగుదును ....
వడాలో,కడు
జడిలో,పెను
చలిలోతెగనవసి కుములు
మీబాధలు, మీ గాధలు
అవగాహననాకవుతాయి
పతితులార:
భ్రష్టులార:
దగాపడినతమ్ములార :

మీకోసం కలం పట్టి,
ఆకాసపుదారులంట
అడవుడిగవెళిపోయే,
అరుచుకుంటూవెళిపోయే
జగన్నాథునిరథచక్రాల్,
రథచక్రప్రళయఘోష
భూమార్గంపట్టిస్తాను :
భూకంపంపుట్టిస్తాను :
నటధూర్జటి
నిటాలాక్షిపగిలిందట :
నిటాలాగ్నిరగిలిందట :
నిటాలాగ్ని:
నిటాలార్చి:
నిటాలాక్షిపటాలుమని
ప్రపంచాన్నిభయపెట్టింది:
అరెఝూ : ఝూ :
ఝటక్,ఫటక్ ....

హింసననచ

ధ్వంసరచన
ధ్వంసనణచ
హింసరచన:
విషవాయువు,మరఫిరంగి,
టార్పెడో,టోర్నాడో :
అదివిలయం,
అదిసమరం,
అటోయిటో తెగిపోతుంది?

సంరంభం,
సంక్షోభం,
సమ్మర్ధన,సంఘర్షణ :
హాలాహలంచెలరేగింది :
పతితులార:
భ్రష్టులార:
ఇదిసవనం,
ఇదిసమరం,
ఈయెరిగిన ఇనుపడేగ,
ఈవండిన మంటపంట,
ద్రోహాలనుతూలగొట్టి,
దోషాలనుతుడిచిపెట్టి,
సాతంత్రం,
సమభావం,
సౌభ్రాత్రం
సౌహార్దం
పునాదుల్యఇళ్ళు లేచి,
జనావళికిశుభం పూచి---
శాంతి,శాంతి, శాంతి, శాంతి
జగమంతాజయిస్తుంది.
ఈసప్నం నిజమవుతుంది:
ఈసర్గం ఋజు వవుతుంది:
పతితులార:
భ్రష్టులార:
బాధాసర్పదష్టులార:
దగాపడినతమ్ములార :
ఏడవకండేడవకండి :
వచ్చేశాయ్,విచ్చేశాయ్,

జగన్నాథ,
జగన్నాథ,
జగన్నాథరథచక్రాల్,
జగన్నాథునిరథచక్రాల్,
రథచక్రాల్,
రథచక్రాల్,
రథచక్రాల్,రథచక్రాల్ ,
రారండో! రండో ! రండి !
ఈలోకం మీదేనండి:
మీరాజ్యం మీ రేలండి !